
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం





ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 02-01-2026 సంపుటి : 1 సంచిక : 113 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar

## కొడాలి నాని, వంశీకి చెప్పినా వినలేదు..!!

# ఫలితం అనుభవిస్తున్నారు

- ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. అవమానాలు ఎదురైనా కూటమి కొనసాగుతుంది
- ముందుచూపు గల సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అర్థం చేసుకున్నారు
- సినీ పరిశ్రమకు చెందిన వాళ్లతో ఆయన్ను రెచ్చగొట్టాలని వైకాపా చూస్తోందన్నారు
- వైకాపా ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదు.... జగన్ నియంత...
- గోదావరిపై దిగువ రాష్ట్రంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకుంటే తప్పేంటి?
- అధికారంలో లేనప్పుడు చంద్రబాబుపై విమర్శలు చేయడం కేసీఆర్‌కు అలవాటు..ఆయన నాకంటే జూనియర్
- కేసీఆర్ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల అవినీతిపై విచారణ జరుగుతోంది
- తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలను కేసీఆర్, జగన్ పరిష్కారం కానివ్వలేదు
- తెలుగు యూనివర్సిటీ సమస్యను ఇటీవల పరిష్కరించాం..: గోరంట్ల బుచ్చయ్యచౌదరి



**రాజమహేంద్రవరం:** ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. అవమానాలు ఎదురైనా కూటమి కొనసాగుతుందని తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ముందుచూపు గల సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అర్థం చేసుకున్నారని చెప్పారు. సినీ పరిశ్రమకు చెందిన వాళ్లతో ఆయన్ను రెచ్చగొట్టాలని వైకాపా చూస్తోందన్నారు. రాజమహేంద్ర వరంలో మీడియాతో ఆయన మాట్లాడారు. "వైకాపా ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదు. జగన్ నియంత. గోదావరిపై దిగువ రాష్ట్రంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకుంటే తప్పేంటి? అధికారంలో లేనప్పుడు చంద్రబాబుపై విమర్శలు చేయడం కేసీఆర్‌కు అలవాటు. ఆయన నాకంటే జూనియర్. కేసీఆర్ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల అవినీతిపై విచారణ జరుగుతోంది. తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలను కేసీఆర్, జగన్ పరిష్కారం కానివ్వలేదు. తెలుగు యూనివర్సిటీ సమస్యను ఇటీవల పరిష్కరించాం. వైకాపా నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ నోరు అదుపులో పెట్టుకోవాలని గతంలోనే చెప్పేవాడిని. నా మాట విననందుకు ఇప్పుడు వాళ్లు ఫలితం అనుభవిస్తున్నారు" అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు.

2



## ఇంటింటికీ పింఛన్లు..

ఒకేసారి రూ.18 లక్షలు అందించిన
మంత్రి అచ్చెన్నాయుడు
అనంతరం అవ్వాతాతల బాగోగులు
అడిగి తెలుసుకున్నారు
పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత
సంతృప్తినిచ్చే కార్యక్రమం



## దుర్గమ్మ భక్తులకు...

# గుడ్ న్యూస్..!!

**ఇంద్రకీలాద్రిపై ఇక నుంచి కొత్త విధానం..**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యాల కోసం మరో కీలక మార్పు అమల్లోకి వచ్చింది. 2026 నూతన సంవత్సరానికి అడుగుపెడుతున్న తరుణంలో కనక దుర్గమ్మను దర్శించుకునే భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంతో దుర్గగుడి ఆలయ పాలకమండలి, ఎండోమెంట్ యంత్రాంగం వినూత్న నిర్ణయం తీసుకుంది.

భక్తుల సౌకర్యార్థం విజయవాడ ఇంద్రకీలాద్రి ఆలయ అధికారులు సరికొత్తి నిర్ణయం తీసుకున్నారు. ఇకపై తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే ఇంద్రకీలాద్రి ఆలయంలో కూడా ఉచిత లడ్డు ప్రసాద విధానాన్ని ప్రారంభించారు. 500 రూపాయల మంత్రాలయ దర్శనం టికెట్ తీసుకున్న భక్తులకు ఇకపై లడ్డు ..2వ పేజీలో

## పాకిస్థాన్‌తో కాల్పుల విరమణలో...

# ఎవరి జోక్యం లేదు : భారత్

**భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల సడలింపునకు తామే మధ్యవర్తిత్వం నడిపాం**

- పాక్‌తో కాల్పుల విరమణ విషయంలో ఎవరి జోక్యం లేదని స్పష్టం చేసింది
- ఇది రెండు దేశాల సైనిక డీజీఎంవోలు చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయం
- ఇందులో మూడో పక్షం పాత్ర లేదని పునరుద్ఘాటించింది..
- పాకిస్థాన్‌తో కాల్పుల విరమణపై ఇప్పటికే పలు సందర్భాల్లో తమ వైఖరి స్పష్టం



ఈ సంవత్సరం భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల సడలింపునకు తామే మధ్యవర్తిత్వం నడిపామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన ప్రకటనను భారత విదేశాంగ శాఖ ఖండించింది. పాక్‌తో కాల్పుల విరమణ విషయంలో ఎవరి జోక్యం లేదని స్పష్టం చేసింది. ఇది రెండు దేశాల సైనిక డీజీఎంవోలు చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, ఇందులో మూడో పక్షం పాత్ర లేదని పునరుద్ఘాటించింది. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణపై ఇప్పటికే పలు సందర్భాల్లో తమ వైఖరిని స్పష్టం చేసినట్లు వెల్లడించింది. ఈ ఏడాది భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల సడలింపునకు తామే మధ్యవర్తిత్వం నడిపామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం ప్రకటించారు. ఉత్తర మయన్మార్ సంక్షోభం, ఇరాన్ అణు సమస్య, ఇజ్రాయెల్-పాలస్తీనా ఉద్రిక్తతల పరిష్కారానికీ తాము మధ్యవర్తిత్వం వహించామని చెప్పారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్‌ల మధ్య జరిగిన కాల్పుల విరమణ అంగీకారం కుదిర్చారంటూ భారతీయ మూలాలున్న ట్రంప్ సహాయకుడు రికీ గిల్‌ను అమెరికా ప్రభుత్వం తాజాగా సత్కరించి, అవార్డు ప్రదానం చేయడం గమనార్హం.

## భగీరత్‌పురలో కలుషిత నీరు...

# కల్లోలం..!!

**8 మంది దుర్మరణం..** **ఆసుపత్రిపాలైన 64 మంది**

దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరమైన ఇండోర్‌లో దారుణం వెలుగు చూసింది. భగీరత్‌పురలో కలుషిత నీరు తాగి ఎనిమిది మంది మరణించారు. మరో 66 మందికి పైగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వివిధ ఆసుపత్రులలో చేరి చికిత్స పొందుతున్నారు. ముఖ్యమంత్రి మోహన్ ఈ విషయంపై దర్యాప్తుకు ఆదేశించారు. అయితే కలుషిత నీటి కారణంగా మూడు మరణాలు సంభవించాయని, ఐదుగురు గుండెపోటు కారణంగా చనిపోయారని అధికారులు పేర్కొన్నారు.

- దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరమైన ఇండోర్‌లో దారుణం వెలుగు చూసింది
- వివిధ ఆసుపత్రులలో చేరి చికిత్స పొందుతున్నారు...సీఎం మోహన్ ఈ విషయంపై దర్యాప్తుకు ఆదేశం
- కలుషిత నీటి కారణంగా మూడు మరణాలు సంభవించాయి..ఐదుగురు గుండెపోటుతో చనిపోయారు..
- ఆందోళనకరం అని కాంగ్రెస్ నేత జితు పట్వారీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేశారు
- సీఎం మోహన్ యాదవ్, మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మీ ప్రభుత్వం నిర్లక్ష్యం...
- అవినీతి ఇండోర్‌లో అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటోంది
- భగీరత్‌పురలో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురైన రోగుల మరణాలు కొనసాగుతున్నాయి
- ముగ్గురు అధికారులపై సస్పెన్షన్ వేటు..ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ చర్యలు
- మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల ఎక్స్-గ్రేషియాను ప్రకటించిన ముఖ్యమంత్రి



ఇండోర్‌లో కలుషిత నీరు తాగి నలుగురు మరణించడం చాలా విచారకరం. ఆందోళనకరం అని కాంగ్రెస్ నేత జితు పట్వారీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేశారు. సీఎం మోహన్ యాదవ్, మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మీ ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి ఇండోర్‌లో అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటోంది అని పేర్కొన్నారు. అయితే భగీరత్‌పురలో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురైన రోగుల మరణాలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఎనిమిది మంది రోగులు మరణించారు. అయితే, మంగళవారం (డిసెంబర్ 30) రాత్రి ఆలస్యంగా, ఇండోర్ మేయర్ అధికారికంగా ముగ్గురు మరణాలను ధృవీకరించారు. ఈ కేసులో ఇప్పటివరకు మరణించిన వారిలో నంద్ లాల్ పాల్, తారా బాయి, ఉమా కోరి, గోమతి రావత్, సీమా ప్రజాపతి, మంజులత దిగంబర్ వధే, ఊర్మిళా యాదవ్, సంతోష్ బిచోలియా ఉన్నారు. ప్రస్తుతం, ఇండోర్‌లోని వివిధ ఆసుపత్రులలో 66 మందికి పైగా చికిత్స పొందుతున్నారు. ..2వ పేజీలో



## చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన

# వరంగల్ కుర్రాడు..

**ప్రధాని మోదీ ప్రశంసల జల్లు..**

వరంగల్ కుర్రాడు అర్జున్ ఇరిగేసి చదరంగంలో మరో మెట్టు ఎక్కాడు

- ప్రపంచ ర్యాపిడ్ చెస్ టోర్నీలో కాంస్య పతకం సాధించి భారత ఖ్యాతిని చాటారు
- టోర్నీలో పతకం సాధించిన రెండో భారతీయ పురుష ప్లేయర్‌గా చరిత్ర సృష్టించారు
- అతని పట్టుదల, కృషి ప్రశంసనీయం..
- భవిష్యత్తులో అతను మరిన్ని విజయాలు సాధించాలి : ప్రధాని మోదీ

వరంగల్ కుర్రాడు అర్జున్ ఇరిగేసి చదరంగంలో మరో మెట్టు ఎక్కాడు. దోహా వేదికగా ముగిసిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ టోర్నీలో కాంస్య పతకం సాధించి భారత ఖ్యాతిని చాటారు. ముఖ్యంగా వరల్డ్ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు గట్టి పోటీనిస్తూ పోడియం ఫినిష్ సాధించడం విశేషం. అర్జున్ పట్టుదలను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. ..2వ పేజీలో

# భగీరత్‌పురలో కలుషిత నీరు కల్లోలం..!!

**ముగ్గురు అధికారులపై సస్పెన్షన్ వేటు..** ఈ విషయాన్ని సీరియస్‌గా ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ చర్యలు చేపట్టారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మరోవైపు ఇందుకు బాధ్యులైన జోనల్ ఆఫీసర్ శాలిగ్రామ్ షిటోల్, అసిస్టెంట్ ఇంజనీర్-ఇన్-చార్జ్ యోగేష్ జోషిలను సస్పెండ్ చేశారు. ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల ఎక్స్-గ్రేషియాను కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ ప్రాంతంలో వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, బలహీనత కేసులు వేగంగా పెరిగాయి. దాదాపు 2,000 మంది దీని బారిన పడ్డారని సమాచారం. ఇండోర్‌లోని వివిధ ఆసుపత్రులలో చాలా మంది రోగులు చేరారు. 25 నుండి 30 ఆరోగ్య శాఖ బృందాలు ఇంటింటికీ సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు, 1,100 కి పైగా ఇళ్లను తనిఖీ చేశారు. నివాసితులు మరిగించిన నీటిని తాగాలని అధికారులు సూచించారు. పరీక్ష కోసం నీటి నమూనాలను పంపారు. 48 గంటల్లో నివేదికలు అందుతాయని భావిస్తున్నారు.



# దుర్గమ్మ భక్తులకు గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** ప్రసాదాన్ని నేరుగా టికెట్ స్కానింగ్ వద్దనే ప్రసాదం అందజేయమన్నారు. దర్శనానికి వెళ్లే సమయంలోనే భక్తులకు ప్రసాదం అందించడంతో ప్రక్రియ మరింత సులభంగా మారనుందని అధికారులు భావిస్తున్నారు. టికెట్ స్కాన్ అయిన వెంటనే లడ్డు అందజేయడం ద్వారా ప్రసాద పంపిణీలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు. దీని ద్వారా టికెట్ల దుర్వినియోగానికి చెక్ పెట్టడంతో పాటు ఆలయ ఆదాయం నిర్వహణలో స్పష్టత పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో దర్శనం పూర్తయిన తర్వాత ప్రసాదం కోసం కౌంటర్ల వద్దకు వెళ్లి భక్తులు వేచి చూడాల్సి వచ్చేది. కానీ ప్రస్తుతం కొత్త విధానం అమలులో ఆ ఇబ్బంది పూర్తిగా తొలగిపోతుందని అధికారులు చెబుతున్నారు. స్కానింగ్ పాయింట్ వద్దే లడ్డు పంపిణీ చేయడం వల్ల ప్రతి భక్తులకు ఉచిత ప్రసాదం అందేలా పర్యవేక్షణ ఉంటుందని.. ఒక్కో టికెట్‌కు నిర్ణీత సంఖ్యలో లడ్డూలు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సాధించవచన్నారు. ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన ఆలయ చైర్మన్ గాంధీ , ఈవో శీనా నాయక్ లకు భక్తులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. దుర్గ గుడి ఆలయంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడంలో ఈ నిర్ణయం ఒక కీలక అడుగుగా మారనుందని అధికారులు చెబుతున్నారు. అమ్మవారిని దర్శించుకునే ప్రతి భక్తుడికి ప్రశాంతమైన , ఆధ్యాత్మిక అనుభూతి కలిగించడమే ఈ మార్పుల ప్రధాన లక్ష్యమని ఆలయ వర్గాలు స్పష్టం చేశాయి.



## ద్రాక్షారామంలో శివలింగం...
# ధ్వంసం ఘటన.. నిందితుడి అరెస్ట్

**ద్రాక్షారామ:** ప్రసిద్ధ పంచారామ క్షేత్రమైన ద్రాక్షారామంలో శివలింగాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిని తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌గా గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారు. డ్రైనేజీ వివాదం నేపథ్యంలో ఆలయ సిబ్బందిని ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశంతో నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలిపారు. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో ఉత్తర గోపురం సప్తగోదావరి ఒడ్డున ఉన్న కపాలేశ్వర స్వామి లింగాన్ని సోమవారం అర్ధరాత్రి నిందితుడు ధ్వంసం చేశాడు. మంగళవారం ఉదయం స్థానికులు చూడటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ హుటాహుటిన వచ్చి ధ్వంసమైన శివలింగాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. ఘటన జరిగిన చోట సీసీ కెమెరాలు లేకపోవడంతో చుట్టు పక్కల ఉన్న కెమెరాల ఫుటేజీని విశ్లేషించారు. ఈ క్రమంలో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు.



## శివలింగం ధ్వంసంపై మంత్రి అచ్చెన్న ఆరా

**ద్రాక్షారామం:** ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం చేయడంపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. ఈ ఘటనపై కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితుల్ని త్వరగా పట్టుకోవాలని ఆదేశించారు. ధ్వంసమైన శివలింగం స్థానంలో కొత్త విగ్రహాన్ని పునఃప్రతిష్ఠ చేయడంపై అభినందనలు తెలిపారు. హిందూ దేవాలయాలపై ఇలాంటి దుష్కృత్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా విడిచిపెట్టేది లేదని చెప్పారు.



# ఇంటింటికీ పింఛన్లు..

**ఒకేసారి రూ.18 లక్షలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడు**

**అనంతరం అవ్వాతాతల బాగోగులు అడిగి తెలుసుకున్నారు**


**పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత సంతృప్తినిచ్చే కార్యక్రమం**

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో మంత్రి అచ్చెన్నాయుడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం అవ్వాతాతల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నందిగాం మండలం దీనబంధుపురంలో గత వైకాపా ప్రభుత్వం తొమ్మిది మంది లబ్ధిదారులకు అన్యాయంగా నిలిపివేసిన పింఛన్లను కోర్టు ఆదేశాల మేరకు తొలగించిన రోజు నుంచి ఇప్పటివరకు వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని లెక్కగట్టి రూ. 18 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్ల పంపిణీకే ఖర్చు పెట్టామన్నారు. పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత సంతృప్తినిచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు.



## చైనా ప్రకటన ఆందోళన కలిగిస్తోంది: కాంగ్రెస్

భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల నివారణకు తామే మధ్యవర్తిత్వం నడిపామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన ప్రకటనను భారత ప్రభుత్వ వర్గాలు ఖండించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ కాంగ్రెస్ స్పందించింది. చైనా ప్రకటన ఆందోళన కలిగిస్తోందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "భారత్-పాకిస్థాన్ మధ్య ఘర్షణలను తానే ఆపానని చాలాసార్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకున్నారు. పలు అంతర్జాతీయ వేదికలపై ఇప్పటివరకు 65 సార్లు ఆ మాట అన్నారు. అయినా ప్రధాని మోదీ మాత్రం మౌనం వీడటం లేదు. ఇక ఇప్పుడు చైనా విదేశాంగ మంత్రి అదే ప్రకటన చేశారు. ఇవన్నీ ఆందోళనకర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి" అని పేర్కొన్నారు.



# చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన వరంగల్ కుర్రాడు..

**వరంగల్ కుర్రాడు అర్జున్ ఇరిగేసి చదరంగంలో మరో మెట్టు ఎక్కాడు...ప్రధాని మోదీ ప్రశంసల జల్లు..**

**ప్రపంచ ర్యాపిడ్ చెస్ టోర్నీలో కాంస్య పతకం సాధించి భారత ఖ్యాతిని చాటారు...టోర్నీలో పతకం సాధించిన రెండో భారతీయ పురుష ప్లేయర్‌గా చరిత్ర సృష్టించారు**

**అతని పట్టుదల, కృషి ప్రశంసనీయం.....భవిష్యత్తులో అతను మరిన్ని విజయాలు సాధించాలి : ప్రధాని మోదీ**

**వరంగల్ కుర్రాడు అర్జున్ ఇరిగేసి చదరంగంలో మరో మెట్టు ఎక్కాడు. దోహా వేదికగా ముగిసిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ టోర్నీలో కాంస్య పతకం సాధించి భారత ఖ్యాతిని చాటారు. ముఖ్యంగా వరల్డ్ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు గట్టి పోటీనిస్తూ పోడియం ఫినిష్ సాధించడం విశేషం. అర్జున్ పట్టుదలను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.**

ఖతార్ రాజధాని దోహాలో జరిగిన 2025 ఫిడే ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అర్జున్ ఇరిగేసి అద్భుత ప్రదర్శన కనబరిచారు. మొత్తం 13 రౌండ్ల పాటు సాగిన ఈ పోరులో అర్జున్ 9.5 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. తద్వారా ఈ టోర్నీలో పతకం సాధించిన రెండో భారతీయ పురుష ప్లేయర్‌గా చరిత్ర సృష్టించారు. గతంలో విశ్వనాథన్ ఆనంద్ మాత్రమే ఈ ఘనత సాధించారు.

**ప్రధాని మోదీ అభినందనలు..** అర్జున్ విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "దోహాలో జరిగిన ఫిడే ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన అర్జున్ ఇరిగేసిని చూసి గర్విస్తున్నాను. అతని పట్టుదల, కృషి ప్రశంసనీయం. భవిష్యత్తులో అతను మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను," అని మోదీ పేర్కొన్నారు.



**కార్ల్‌సన్‌కు షాకిస్తూ..:** ఈ టోర్నీలో అర్జున్ ఆట తీరు అందరినీ ఆకట్టుకుంది. ప్రపంచ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్‌ను సైతం ఓడించి తన సత్తా చాటాడు. ఒక దశలో స్వర్ణ పతకం రేసులో నిలిచినప్పటికీ, చివరి రౌండ్ల ఫలితాల ఆధారంగా కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఓపెన్ విభాగంలో మాగ్నస్ కార్ల్‌సన్ స్వర్ణం గెలవగా, వ్లాదిస్లావ్ ఆర్టెమివ్ రజతం సాధించారు.

**కోనేరు హంపికి కూడా కాంస్యం..** అర్జున్‌తో పాటు మహిళల విభాగంలో భారత స్టార్ క్రీడాకారిణి, తెలుగు తేజం కోనేరు హంపి కూడా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. హంపి విజయాన్ని కూడా ప్రధాని ప్రత్యేకంగా కొనియాడారు. భారత చెస్ చరిత్రలో ఇద్దరు తెలుగు వారు ఒకే అంతర్జాతీయ వేదికపై పతకాలు సాధించడం గమనార్హం.

**అర్జున్ ప్రస్థానం..** తెలంగాణలోని వరంగల్‌కు చెందిన అర్జున్ ఇరిగేసి 14 ఏళ్లకే గ్రాండ్‌మాస్టర్ అయ్యాడు. ఇటీవల ఆయన 2800 లైవ్ రేటింగ్ మార్కును దాటి ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానానికి చేరుకున్నారు. ఈ విజయంతో ప్రపంచ చదరంగంలో అర్జున్ తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నారని మరోసారి రుజువైంది. వచ్చే ఏడాది జరగబోయే వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఈ విజయం అర్జున్‌కు గొప్ప ఉత్సాహాన్ని ఇస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానా..
# వాహనాల జప్తు: సీపీ సజ్జనార్ వార్నింగ్

**హైదరాబాద్:** న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో మందుబాబులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. నూతన సంవత్సరం బందోబస్తు ఏర్పాట్లపై సీపీ సజ్జనార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలను జారీ చేశారు. మద్యం తాగి వాహనాలతో రోడ్ల పైకి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. నగరంలోని 120 ప్రాంతాల్లో ఇవాళ రాత్రి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని చెప్పారు. మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానాతో పాటు వాహనాలను జప్తు చేస్తామన్నారు. జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు తదితర చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. "రాత్రి 7 గంటల నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయి. అర్ధరాత్రి ఒంటిగంట వరకే ఈవెంట్లకు అనుమతి ఇస్తాం. సమయం దాటి వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా సౌండ్ సిస్టమ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు. బ్యాక్‌డోర్ ద్వారా మద్యం విక్రయించడం పూర్తిగా నిషేధం. క్యాబ్‌లు, ఆటో డ్రైవర్లు రైడ్ నిరాకరిస్తే ఉపేక్షించబోం. పోలీసులు అనాథాశ్రమాల్లో, వృద్ధాశ్రమాలు, ఆసుపత్రుల్లో నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలి" అని సజ్జనార్ వెల్లడించారు.



**ఫ్లైఓవర్ల మూసివేత.. భారీ వాహనాలపై నిషేధం..** న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో నగరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. ఫ్లైఓవర్లు మూసివేయనున్నారు. భారీ వాహనాల ప్రవేశంపై రాత్రి నుంచి నిషేధం అమలు చేయనున్నారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్‌లో వాహనాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. ఈవెంట్స్ జరిగే ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలు కానున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నారు. మహిళల భద్రతకు షీటీమ్స్ విధుల్లో ఉండనున్నాయి.

## కోతుల దాడి భయంతో..
# జారిపడి మహిళ మృతి

**శంకరపట్నం:** కోతులు దాడి చేస్తున్నాయనే భయంతో ఓ మహిళ ప్రమాదవశాత్తు ఇంటి ముందు జారిపడి మృతి చెందింది. ఈ ఘటన కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ లో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కేసిరెడ్డి విమల (59) అనే మహిళ ఇంటిముందు బుధవారం ఉదయం కోతులు బీభత్సం సృష్టించాయి. ఇంట్లోకి చొరబడతాయేమోననే భయంతో కోతులను వెళ్లగొట్టేం దుకు మహిళ ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆమె ఒక్కసారిగా అదుపుతప్పి ఇంటిముందున్న గచ్చు నేలపై పడ్డారు. తలకు తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.



# మరో వివాదంలో బిహార్ సీఎం..

**మహిళ హిజాబ్ లాగిన నీతీశ్**

**పట్నా:** బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. పట్నాలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ఓ మహిళ హిజాబ్‌ను లాగారు. దీనికి సంబంధించి వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇది ఆయన మానసిక చర్యను తెలియజేస్తోందంటూ కాంగ్రెస్, ఆర్జేడీ విమర్శలు గుప్పిస్తున్నాయి. పట్నాలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఓ వైద్యురాలికి ఆయుష్ సర్టిఫికెట్‌ను నీతీశ్ తన చేతులమీదుగా అందజేశారు. సర్టిఫికెట్‌ను చేతికిచ్చిన ఆయన.. డాక్టర్ ముఖంపై ఉన్న హిజాబ్‌ను కొంతమేర తొలగించారు. సీఎం చర్యకు మహిళ స్పందించనప్పటికీ.. నిశ్చేష్టురాలై చూస్తూ ఉండిపోయారు. అదే స్టేజీపై ఉన్న కొందరు నవ్వుతూ కనిపించారు. అక్కడే ఉన్న డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి మాత్రం సీఎంను ఆపే ప్రయత్నం చేయడం వీడియోలో కనిపించింది. సీఎం చర్యను కాంగ్రెస్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టింది. నీతీశ్‌కు పూర్తిగా మతిభ్రమించినట్లు ఉందంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. మహిళల పట్ల జేడీయూ- భాజపా సంకీర్ణ ప్రభుత్వ వైఖరి ఏంటో ఈ ఉదంతం తెలియజేస్తోందంటూ ఆర్జేడీ అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల సమయంలోనూ నీతీశ్ ఇలానే.. ఓ మహిళ మెడలో పూలదండ వేయడం వివాదాస్పదమైంది. దీంతో ఆయన మానసిక పరిస్థితి సరిగా లేదంటూ విమర్శలు ఎక్కుపెట్టాయి.



## ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం
# జిల్లా ఏర్పాటు చేశాం

**: మంత్రి డీఎస్‌బీవీ స్వామి**

**పొన్నలూరు:** జగన్ మాదిరిగా ప్రజలను మోసం చేయబోమని.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ఏపీ మంత్రి డీఎస్‌బీవీ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం రాజోలుపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోందని చెప్పారు. ప్రతి ఇంటికీ సంక్షేమంతో సీఎం చంద్రబాబు.. దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రగతి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు.



# కనిగిరిని కనకపట్టణంగా తీర్చిదిద్దడమే కృషి చేస్తా : శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి










**కనిగిరి : ప్రజలకి చేరువ**

కనిగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కనకపట్టణంగా మార్చడమే తమ లక్ష్యమని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న భైరవ వనంలో నిర్వహించిన వేడుకలు తిరునాళ్లను తలపించాయి. డాక్టర్ కవితతో పాటు ఎమ్మెల్యే ఉగ్ర ఈ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వేడుకలకు కుటుంబ సమేతంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే ఉగ్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే ఉగ్ర భైరవ వనం ప్రాంగణానికి చేరుకోగా, అప్పటికే శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్యేను కలిసేందుకు ప్రజలు బారులు తీరారు. భైరవ వనం వైపు వెళ్లే దారి పొడవునా స్వాగత ఫ్లెక్సీలతో పాటు వేడుకల ప్రాంగణం జనసందోహంతో కిటకిటలాడింది. చిన్నారుల కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ట్రాంపోలిన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, జబర్దస్త్ బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మహిళల కోసం గేమ్స్ జోన్, చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్క్‌లో చిన్నారులు ఉల్లాసంగా గడిపారు. బొకేలు వద్దు%ొా% ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుకు స్పందించిన ప్రజలు, అధికారులు, కూటమి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అక్కడ ఏర్పాటు చేసిన హుండీలో తమ వంతు విరాళాలను అందజేశారు. భైరవవనం పార్క్ లో అధికారులతో కలసి మొక్కను నాటారు. ఈ నూతన సంవత్సర వేడుకలు ఎన్నడూ, ఎవరికీ సాధ్యం కాని వినూత్న రీతిలో చేపట్టిన ఈ వేడుకలు పట్ల ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేయడమే కాకుండా ఈ వేడుకలు వేడుకను ప్రతిబింబించాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# రాష్ట్రమంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన మండల అభివృద్ధి అధికారి,








**పొన్నలూరు : ప్రజలకి చేరువ**

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పొన్నలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యం.పి.డి.ఓ డా.పి.సుజాత ని మండల పరిధిలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయస్వామి ని యం.పి.డి.ఓ శ్రీమతి డా.పి.సుజాత ,మండల పరిధిలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పంచాయతీ అధికారి ని యం.పి.డి.ఓ శ్రీమతి డా.పి.సుజాత ,మండల పరిధిలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# దద్దాల ఆధ్వర్యంలో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు








**- పోటెత్తిన నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ శ్రేణులు**
**- దద్దాలకు శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు**
**- కిక్కిరిసిన కనిగిరి వైయస్ఆర్‌సీపీ కార్యాలయం**

**కనిగిరి : ప్రజలకు చేరువ**

స్థానిక పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరరం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.లి నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా తమ అభిమాన నాయకుడు దద్దాల నారాయణ యాదవ్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీనాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనోత్సాహంతో పోటీపడి మరీ శుభాకాంక్షలు తెలిపారు. జై జగన్, జై దద్దాల అంటూ నినదించారు. పార్టీ కార్యాలయం జనసంద్రంలా మారింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర భారీ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. బీటీఏ, వైయస్ఆర్టీఏ,ఏపీటీఎఫ్,హెచ్ఎంటీవీ, వార్త మరియు వివిధ సంఘాల క్యాలెండర్లను ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు ఆవిష్కరించారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు దద్దాల నారాయణ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి,పాలగుల్ల మల్లికార్జున రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి,యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, గాయం బలరామిరెడ్డి,కల్లూరి రామిరెడ్డి,ఓకే రెడ్డి,పులి శాంతి, తమ్మినేని సుజాత, ఆవుల భాస్కర్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,అయిమొల్ల నాగమణి, కస్తాల బేబీ,ఓరుగంటి పద్మావతి,పందిటి వెంకటలక్ష్మి,సిరుప గోవర్ధన్ రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృషా?రెడ్డి, డాక్టర్ షేక్ రసూల్, షేక్ గయాజ్,రామనబోయిన శ్రీనివాసులు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మితికాల గురవయ్య, మన్నేపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజు,యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, పరిమి వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి,పరిమి వెంకటేశ్వర్ల చౌదరి, శ్రీకాంత్ చౌదరి, భూమిరెడ్డి కొండారెడ్డి,మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్,గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, రాచపూడి మాణిక్యాల రావు,కస్తాల బాలాజీ,శ్యామల సాంబిరెడ్డి, ఇట్టెం కృష?, కలికాయ నారాయణ, మల్లెల వెలుగొండయ్య,ఎలిక నారాయణ, మేడం ఆదినారాయణ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, పల్నాటి భాస్కర్ రెడ్డి, కుప్పనబోయిన వెంకటరామయ్య, తాతపూడి సురేష్, తాతపూడి నాని,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, ఎలిక అచ్చయ్య, మన్నెం మాధవ, బారా షరీఫ్, ఆరిఫ్, చింతలపూడి మల్లికార్జున, సైకం ఏడుకొండలు రెడ్డి,ముద్దా బాబు, నేలపాటి చిట్టి బాబు,మేడబోయిన అటేలయ్య, మరియు కౌన్సిల్లర్లు,సర్పంచ్ లు, ఎంపీటీసీలు,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామస్థాయి వివిధ అనుబంధ విభాగాల సభ్యుల తో పాటు పార్టీ, నాయకులు, కార్యకర్తలు భారీగా వచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి,దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.

# వైయస్ఆర్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి దద్దాల

**కనిగిరి : ప్రజలకి చేరువ**

వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ని, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ని దర్శిలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి, దుశ్శాలువతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఇన్చార్జ్, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలు నూతన సంవత్సర రోజున ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటక తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి,గోపవరపు బొర్రారెడ్డి, ఓకే రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,కలికనారాయణ, శ్రీరామ శ్రీనివాసులు,సైకం ఏడుకొండలు రెడ్డి,రామనబోయిన శ్రీనివాసులు,డాక్టర్ ఆవుల కృషా?రెడ్డి,దాదిరెడ్డి మాలకొండారెడ్డి, కనిగిరి మండల అధ్యక్షులు ముల్లంగి శ్రీహరిరెడ్డి, శ్యామల సాంబిరెడ్డి,మిట్టా రమేష్ రెడ్డి,ఎలిక అచ్చయ్య,మన్నెం మాధవ, నాగి రసూల్, షేక్ ఆరీఫ్,సంగటి మహేంద్ర రెడ్డి, మద్రి రాజు, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు..




## శ్రీకాళహస్తి మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో పవిత్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు



ప్రజలకి చేరువ
శ్రీకాళహస్తి పట్టణంలో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి పవిత్ర రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పవిత్ర రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారిలో షేక్ ఫరీద్, గోరా, పజిల్, జుంలేషా, షఫీ, గౌస్ బాయ్, బావాజీ, షబీరుల్లా, సాగర్ బీ, షర్మిల్లా ఠాగూర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమం సందర్భంగా మైనార్టీ నాయకులు పవిత్ర రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ పాలకవర్గం





**- అర్బన్ కాలనీ చర్చిలో పాలక వర్గ సభ్యులను సన్మానించిన దేవయ్య పాస్టర్ మరియు సహచరులు**

**- పట్టణంలో పలు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు ఇండ్ల ముందు రంగు ముగ్గులను చెరిపిన ఆకతాయిలు**

ప్రజలకి చేరువ
: నూతన సంవత్సరం పురస్కరించుకొని 2026 లోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో దమ్మపేట పట్టణ ప్రజలకు దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బత్తుల సాయి, ధర్మసోతు పద్మ, పసుమర్తి కుసుమాంబ, రూపా రాంబాబు, చిన్నశెట్టి నాగలక్ష్మి, దాసరోజు సరిత, చాట్ల శ్రీనివాసరావు, దారా రమేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచాయతీ సిబ్బందికి తెలిపారు. దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు వార్డు సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తదనంతరం ప్రధాన రహదారిలో గల డ్రైనేజ్ ప్రక్కన మంచి నీరు పైపు లీకేజ్ అయ్యి నీరు వృథాగా పోతున్న ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే సంబంధిత సిబ్బందికి మంచి నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలి అని సూచించారు. పట్టణంలో 2, 3 మరియు 4 వార్డులలో గల కాంగ్రెస్ పార్టీ కి చెందిన వార్డు సభ్యులు, నాయకులు, మద్దతు దారుల ఇండ్ల ముందు నూతన సంవత్సరము సందర్భంగా మహిళలు ముగ్గులు వేసి రంగులు దిద్దిన వాటిని అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గులను వేసిన రంగులను చెరిపిన విషయం తెలుసుకొని సంభందిత ఇండ్ల ముందు చెరిపిన ముగ్గులను పరిశీలించి, ఇలాంటి డిజారుడు పనులను, వికృత చేష్టలు చేస్తున్న వారికి గుణపాఠం చెప్పిస్తామని హెచ్చరించారు. ఆహ్వానం మేరకు బంజారా కాలనీ లో గల రమణ పాస్టర్ గా చేస్తున్న చర్చిని మరియు అర్బన్ కాలనీలో గల దేవయ్య పాస్టర్ గా చేస్తున్న చర్చిని సందర్శించగా పంచాయతీ పాలక వర్గ సభ్యులను మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, చవ్వా పోలయ్య, కందుల వెంకటేశ్వరావు, రొయ్యల కుమార్, ధర్మసోతు నరేష్, కుప్పాల రాంబాబు, గట్ల నాగరాజు లను పాస్టర్ దేవయ్య మరియు సహచరులు సన్మానించారు. తదనంతరం చర్చి నిర్వాహకులు చర్చికి వచ్చే వృద్ధులకు పంచాయతీ పాలకవర్గం మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ద్వారా చీరలు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట్రామారావు, కే.వి సత్యనారాయణ, పండూరి వీరబాబు, దాసరోజు రామారావు, షేక్ బాషా తదితరులు ఉన్నారు.

## ఎస్.సి.వి నాయుడి గృహం వద్ద న్యూ ఇయర్ సంబరాలు



ప్రజలకి చేరువ
శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్.సీ.వి నాయుడు స్వగృహంలో నాయకులు కార్యకర్తలు మధ్య నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీలకు అతీతంగా వివిధ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగ సంఘాల నాయకులు తరలివచ్చి ఎస్.సి.వి నాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ శ్రీకాళహస్తి శాఖ నాయకులు మరియు శ్రీకాళహస్తి శాఖ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మరియు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఎస్.సి.వి గారిని గజ మాలతో సత్కరించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే వేడుకలలో మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు నారాయణ యాదవ్, కొణతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు, అదేవిదంగా శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గం నుండి పార్టీలకు అతీతంగా తరలివచ్చి ఎస్సీ వీ నాయుడు పుష్పమాలాలు , శాలువ ల తో సత్కరించి అభినందనలు తెలిపారు.

# వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి

**- తల్లిదండ్రుల సేవలోనే నిజమైన ఆనందం**

**- హైదరాబాద్ సీపీ సజ్జనర్**

**- పోలీసు అధికారులతో కలిసి వృద్ధాశ్రమంలో నిరాడంబరంగా న్యూ ఇయర్ వేడుకలు**

**- నటి పావలా శ్యామలకు పరామర్శ.. ఏసీపీ రమేష్‌కు అభినందన**






ప్రజలకి చేరువ
నూతన సంవత్సర వేడుకలను ఆడంబరాలకు దూరంగా, సేవా దృక్పథంతో జరుపుకోవాలన్న సంకల్పంతో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ గురువారం నిరాడంబరంగా గడిపారు. న్యూ ఇయర్ సందర్భంగా ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి కరా?నలోని ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం, హెల్త్ కేర్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న 48 మంది వృద్ధులకు పోలీస్ అధికారులతో కలిసి పండ్లు, మిఠాయిలు అందజేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, వారితో కాసేపు ఆత్మీయంగా గడిపారు. కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను తిరుమలగిరి ఏసీపీ రమేష్ చొరవ తీసుకుని ఆర్కే ఫౌండేషన్ హెల్త్‌కేర్ సెంటర్‌లో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న సీపీ సజ్జనర్.. మానవతా దృక్పథంతో స్పందించిన ఏసీపీని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఆశ్రమంలో చికిత్స పొందుతున్న పావలా శ్యామలను సీపీ ఆత్మీయంగా పలకరించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వృద్ధులను అక్కున చేర్చుకుని, గత 18 ఏళ్లుగా సుమారు 15 వేల మందికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఫౌండేషన్ నిర్వహకుడు డాక్టర్ రామకృష?ను అభినందించారు. కన్నవారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత పిల్లలదేనని స్పష్టం చేశారు. ఆధునిక జీవనశైలి, ఉద్యోగ వ్యాపారాల ఒత్తిడి సాకుతో తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పరిమితం చేయడం సరికాదన్నారు. మనల్ని పెంచి పెద్ద చేసిన వారి త్యాగాలను విస్మరించవద్దని, వృద్ధాప్యంలో వారికి కావాల్సింది ఆస్తులు కాదు.. కేవలం పిల్లల ఆప్యాయత మాత్రమేనని గుర్తుచేశారు. వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను భారంగా కాకుండా బాధ్యతగా, దైవంగా భావించి పూజించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్, అదనపు డీసీపీ అశోక్, తిరుమలగిరి ఏసీపీ రమేష్, కారా?నా ఇన్‌స్పెక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజలకి చేరువ
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కోలా ఆనంద్ ని సాదరంగా కలసి, పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సేవలో కొత్త సంవత్సరం మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవి రాయల్, అయ్యప్ప, చందు రాయల్ మరియు పలువురు కూటమి నాయకులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సంతోషభరిత వాతావరణంలో నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

ప్రజలకి చేరువ
కొత్తగూడెం బీజాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టిఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, తదితరులు, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..



ప్రజలకి చేరువ
కామారెడ్డి,2026 జనవరి 01 ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని బీబీపేట మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా నాయకులు అబ్రబోయిన స్వామి కలిశారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, శాంతి సౌభాగ్యాలు నెలకొని, ప్రతి ఇంట్లో వెలుగులు వెల్లివిరియాలని ప్రార్థించారు. కొత్త ఏడాది ఆశలు, లక్ష్యాలు నెరవేరేలా ముందుకు సాగాలని పిలుపునిస్తూ, ప్రజల శ్రేయస్సే తమ రాజకీయ లక్ష్యమని నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.